విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 15, ఫిబ్రవరి, 2024

అందరికీ 'ఆదర్శ'ం పాఠశాల విద్యార్థులు

▶▶▶ విద్యార్థుల ఎదుగుదలే లక్ష్యం
▶▶ విద్యలో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధింపు
▶▶ జాతీయ స్థాయి క్రీడల్లోనూ రాణింపు
▶▶ హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

విశాలాంధ్ర- రుద్రవరం : విద్యాభ్యాసంలో విద్యార్థుల ఎదుగుదలకు వారిలో నైపుణ్యం పెంపొందించేందుకు అలాగే వారు ఎవరిని ఆదర్శంగా తీసుకుంటారో అలాంటి స్థాయిలో ఎవ ఉంటారో వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యలో మంచి ప్రతిభ కనబరచాలని అటు ప్రభుత్వ ఇటు ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులను మనం తరచుగా చూస్తుంటాము. ఇందుకు విరుద్ధంగా విద్యార్థులనే ఆదర్శంగా ఎంచుకున్న గురువులను చూస్తుంటామా అక్కడే బోధించే గురువులనే ఆదర్శంగా చేసుకునే విద్యార్థులను చూసి ఉంటామా. ఇది తెలుసుకోవాలంటే వివరాల లోనికి వెళ్లాల్సిందే. రుద్రవరం లోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తమ గురువులనే ఆదర్శంగా చేసుకొని వారి అడుగుజాడల్లో నడుస్తూ గత మూడేళ్లుగా ఉన్నతాధికారులు కన్న తల్లిదండ్రులు మెచ్చుకునేలాగా విద్యలో వందశాతం ఉత్తీర్ణతను సాధించడమే కాక రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి ఎన్నో విజయాలను సాధించినప్పుడు మేము పడ్డ కష్టానికి తమ పిల్లలు విజయం సాధించినపుడు అటు గురువులకు ఇటు కన్నవారి కళ్ళల్లోనుంచి వచ్చే ఆనంద బాష్పాలు అన్ని ఇన్ని కావు. అందుకేనేమో ఇక్కడ ఉన్న ఆదర్శ పాఠశాల లోని గురువులు పుస్తకం తో పాటు తమ విద్యార్థులనే మా.. ఆదర్శంగా చేసుకొని బోధిస్తున్నారేమో.. అందుకే మా హృదయం ఈ ఆదర్శ పాఠశాలనేనని నమ్మిన తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించడానికి ఇవాళ ఎంతోమంది వారి హృదయాలలో ఆదర్శ పాఠశాలను ఎంచుకొని ముందుకొస్తున్నారు.

నా హృదయం ఆదర్శ విద్యార్థులే-ప్రిన్సిపల్ నాగేశ్వరరావు

మండల కేంద్రంలోని మా ఆదర్శ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు గత మూడు నాలుగు యేళ్లుగా క్రమశిక్షణతో మెలుగుతూ కేంద్ర రాష్ట్ర స్థాయిలలో జరిగే పరీక్ష పోటీలకు ఎంపికై అక్కడ మంచి ఫలితాలను సాధించడం తనకు, తన సిబ్బందికి ఎంతో ఆనందాన్నిచ్చింది. విద్యార్థుల పై చదువులకు గాను కన్నవారి పైన భారం పడకుండా విద్యార్థులకు చదువుల్లో చేదోడుగా ఉండటానికి కేంద్ర ప్రభుత్వం పెట్టిన పరీక్షల్లో ఈ ఏడాది ఎనిమిది మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి స్కాలర్ షిప్ కు ఎంపికయ్యారు. అంతేకాకుండా జాతీయ స్థాయి క్రీడలకు 25 మంది ఎంపికై ఉత్తమ ప్రదర్శన కనబరిచి ఒకరు బంగారు పథకం, మరొకరు వెండి పథకాన్ని సాధించారు. రాష్ట్రస్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలలో పాల్గొని ఇద్దరు పథకాలను సాధించారు. ఎనిమిది మంది బాల బాలికలు రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొని పథకాలను సాధించారు. ఇక్కడ చదువుకుంటున్న మా విద్యార్థులను ట్రిబుల్ ఐటీ కి ఈ ఏడాది 8 మందిని తయారు చేశాము. మా హృదయాలు విద్యార్థులనే ఆదర్శంగా ఎంచుకొని మా ఉపాధ్యాయ బృందం విద్యార్థులను తయారు చేస్తున్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పది తరగతి మోడల్ పరీక్ష

ప్రశ్నపత్రం విడుదల చేసిన ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగనాయుడు

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి మోడల్ పరీక్షా పేపర్‌ను ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగనాయుడు విడుదల చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి మోడల్ పరీక్ష క్వశ్చన్ పేపర్‌ను శాంతినికేతన్ విద్యా సంస్థల అధినేత సుధాకర్, మేఘనకోచింగ్ సెంటర్ డైరెక్టర్ జయసింహారెడ్డి లతో కలిసి ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.రంగనాయుడు విడుదల చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్, జిల్లా కోశాధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి మోడల్ పరీక్షను రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులలో భయం పోగొట్టేందుకు పబ్లిక్ పరీక్షల కంటే ముందు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు వెళ్తున్న విద్యార్థులు చాలామందిలో భయం వెంటాడుతూ ఉంటుందని, ఆ భయాన్ని పోగొట్టి విద్యార్థులు పరీక్షలను ఫ్రీగా రాసే విధంగా ముందస్తుగా ఇలాంటి పదవ తరగతి మోడల్ పరీక్షలు పెట్టడం వలన విద్యార్థులలో భయం వెళ్లిపోతుందని తెలిపారు. ఇప్పుడున్న విద్యార్థులే రేపటి సమాజాన్ని మార్చే పౌరులుగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ఈసమాజాన్ని మార్చే శక్తి కేవలం విద్యార్థులకు మాత్రమే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, నాయకులు షాబీర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు నిరసన

విశాలాంధ్ర -ఆళ్లగడ్డ : రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్లు వారి డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర ఏపీ జేఏసీ కార్యాచరణ ప్రకటించారు. ఇందులో భాగంగా బుధవారం ఎన్జీవో సంఘ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం రాష్ట్ర ఎన్జీవో సంఘం ఉపాధ్యక్షుడు వంగల దస్తగిరిరెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ రాజీవ్‌రెడ్డికి జేఏసీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగాల దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు. తాలూకా కార్యదర్శి శివరామ లింగారెడ్డి, పెన్షనర్ల సంఘ అధ్యక్షులు రాఘవరెడ్డి, ఆర్టీసీ నాయకులు శేఖర్, అధ్యాపకుల సంఘం నాయకులు రాధాకృష్ణలు పాల్గొన్నారు.

నూతన గదుల నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-మహానంది: మహానందిక్షేత్రంలో రూ.10:50 కోట్ల అంచనాతో నూతనంగా నిర్మించ నున్న **'నంది సదనము'** వసతి గదుల సముదాయానికి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి బుధవారం భూమిపూజనిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ నాటికి నేటికి మహానంది క్షేత్రం అభివృద్ధి ప్రత్యక్షంగా ప్రతి ఒక్కరికీ, కనబడుతుందని తెలిపారు. తాను సొంత డబ్బు రూ.3 కోట్ల అభివృద్ధి పనులకు వెచ్చించానన్నారు. ఆలయాభివృద్ధికి విరాళాలు అందిస్తున్న దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.నాడు దేవస్థానం ఖాతాలో కేవలం రూ.50 లక్షలు ఉండగా.. నేడు రూ.18 కోట్లకు చేరిందన్నారు.దాతల నుండి నిధులు సేకరణ, అభివృద్ధి పనులు పర్యవేక్షించడంలో తీవ్ర కృషి చేసిన మాజీ పాలకమండలి చైర్మన్,సభ్యులకు ఆలయాధికారులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.అనంతరం దేవస్థానంలో కాంట్రాక్టు ఏజెన్సీ ఉద్యోగస్తులకు నెలసరి వేతనాలు పెంచే విషయంలో కృషిచేసిన ఎమ్మెల్యే, ఈవోను ఏజెన్సీ ఉద్యోగస్తులు ఘనంగా సత్కరించి సన్మానం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శిల్పా భువనేశ్వరరెడ్డి, ఈవో చంద్రశేఖర్‌రెడ్డి, మహానంది మండల, గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర-చాగలమర్రి : మండల పరిధిలోని నగళ్ళపాడులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి న్యామతుల్లా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి ప్రతిరోజు మెనూ ప్రకారం పిల్లలకు రుచికరమైన వంటలు పెట్టాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని లలిత కుమారి, ఉపాధ్యాయుడు పిఎస్ దావుద్‌లు ఉన్నారు.

ముగిసిన చౌడేశ్వరి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం

విశాలాంధ్ర- బనగానపల్లె: మండల పరిధిలోని నందవరంలో వెలసిన శ్రీకాశీ విశాలక్ష్మీ ప్రతిస్వరూపమైన నందవరం శ్రీచౌడేశ్వరి మాత విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ,గ్రామోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ముగిసాయి. బుధవారం ఉదయం దేవస్థానం ఈవో రామానుజన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు ప్రదీప్ కుమార్ శర్మ, రామకృష్ణశర్మ, పవనకుమార్ శర్మ, ఋత్వికులు విజయకుమార్‌శర్మ, రాజేష్‌శర్మల వేద మంత్రోచ్చరణాల, మేళతాళాల మధ్య యాగశాలలో మహాపూర్ణాహుతి, మహాకుంభాభిషేక కలార్పణములు కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఆలయబలి, వేదస్వస్తి అనంతరం భక్తులకు అమ్మవారి ప్రథమ దర్శనం కల్పించారు. ఈ మహాకుంభాభిషేక మహోత్సవంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి జయమ్మ, కుమారుడు కాటసాని ఓబులరెడ్డి దంపతులు, నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి కుటుంబం శాంతి రామ విద్యాసంస్థల అధినేత శాంతి రాముడు దంపతులు పాల్గొని ప్రాణప్రతిష్ఠ తర్వాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహాకుంభాభిషేక మహోత్సవం తిలకించేందుకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. దర్శనం అనంతరం వారికి దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు దేవస్థాన ఆధ్వర్యంలో గ్రామోత్సవం జరిగింది. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు అమ్మవారి ఆలయ మాడవీధుల ప్రహరి ఏర్పాటు చేయుటకు తనవంతు సహాయముగా రూ.2కోట్లు ఇచేందుకు అంగీకారం తెలిపినట్లు ఈవో రామానుజన్ తెలిపారు.

వలి వెల్డింగ్‌షాప్‌లో చోరీ



విశాలాంధ్ర -వెలుగోడు : స్థానిక వలి వెల్డింగ్ షాప్‌లో మంగళవారం రాత్రి చోరీ జరిగినట్లు బాధితుడు తెలిపారు. ఈషాప్‌లో చోరీ జరగడం రెండోసారి అని, జనవరి 2న, మొదటిసారి రూ.40 వేల సామగ్రి చోరీ జరిగిందని, ఇపుడు రెండోసారి రూ.10 వేల విలువ గల సామగ్రి చోరీ జరిగిందని తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు చెప్పారు. చోరీలను పోలీసులు అరికట్టాలని బాధితులు కోరారు.

ప్రభుత్వ విద్యను కాపాడుకుందాం..!

విశాలాంధ్ర- ప్యాపిలి: మండల కేంద్రమైన ప్యాపిలి లో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షులు సూర్యప్రతాప్, సహాయ అధ్యక్షులు శివకేశవులు, పుల్వమా' దాడిలో చనిపోయిన భారతజవాన్లకు నివాళులర్పించారు. అనంతరం మండలస్థాయి విస్తృత సమావేశం విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను పేద విద్యార్థులకు దూరం చేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, జాతీయ విద్యా విధానంతో గ్రామీణ స్థాయిలో విద్యార్థులు విద్యకు దూరమవుతారని వారు మండిపడ్డారు. విద్యలో మార్పురావాలి.. కానీ విద్య నాశనం చేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని జాతీయ విద్యా విధానం సిలబస్ లో స్వతంత్ర ఉద్యమకారులు జీవితచరిత్ర, భవిష్యత్‌తరాలకు ఉపయోగపడే విధంగా కాకుండా మూఢనమ్మకాల వైపు ఆసక్తి కలిగించే విధంగా చిలకజ్యోష్యాలు, మతోన్మాదుల జీవిత చరిత్ర పాఠ్యంశాలకు ఇస్తున్నారన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలన్నీ ఈజాతీయ విద్యావిధానం వ్యతిరేకిస్తుంటే, మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన పైన కేసులకు కేంద్ర ప్రభుత్వానికి లోబడి ఈజాతీయ విద్యా విధానాన్నిఆహ్వానిస్తున్నారన్నారు. పేద, బడుగు వెనుకబడిన విద్యార్థులు చదువుకు దూరం అవుతారని, కావున దీని రద్దుకు విద్యార్థులు ఏకం కావాలని వారు పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా అమ్మఒడి, జేవీడి పథకం ఎలాంటి షరతులు లేకుండా విద్యార్థులకు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదే విధంగా డిగ్రీలో తీసుకువచ్చిన నూతన విధానాన్ని (బిట్ వైజ్ ప్రశ్నవిధానాన్ని) రద్దు చేయాలని, జేవీడి (విద్య దీవెన)మొత్తం విద్యార్థుల తల్లి అకౌంట్ లో కాకుండా కాలేజ్ అకౌంట్‌లో జమ చేయాలని, తద్వారా విద్యార్థులు కాలేజ్ నుండి ఫీస్‌కి సంబంధించిన ఇబ్బందులు రావరన్నారు. లేనిపక్షంలో నీ ప్రభుత్వానికి 2024లో తగిన బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు.కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ నాయక్, యాసిన్, రాము,పవన్, కార్తీక్,ఇషాన్,విద్యార్థులు పాల్గొన్నారు.

బిల్లుల చెల్లింపులలో అపోహలకు తావు లేదు

విశాలాంధ్ర-చాగలమర్రి: జగనన్న లేఅవుట్లలో చేపట్టిన గృహ నిర్మాణాల బిల్లుల చెల్లింపులపై లబ్ధిదారులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని జిల్లా హౌసింగ్ పీడీ రామక్రిష్ణ కోరారు. బుధవారం చాగలమర్రిలోని నారాయణపల్లె రస్తాలో గల జగనన్న లేఅవుట్లలో గృహనిర్మాణాలు ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నాయని నిర్మాణాలు చేపడితే భిల్లులు వస్తాయో,రావో అని అపోహలు పెట్టుకోవద్దని లబ్ధిదారులకు సూచించారు.భిల్లుల చెల్లింపులలో ఎలాంటి జాప్యం జరగదన్నారు.నియోజకవర్గంలో జగనన్న లేఅవుట్లలో 9513 గృహాలు మంజూరు కాగా 5177 గృహాలు పూర్తయ్యాయని,మరో 2468 గృహాల నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు.గృహ నిర్మాణాలు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ సిబ్బందిని ఆయన ఆదేశించారు.ఈఈ హరిగోపాల్,డీఈ నాగరాజు, హౌసింగ్ సిబ్బంది, సచివాలయ ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

విశాలాంధ్ర -ఆత్మకూరు రూరల్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆత్మకూర్‌లో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలో కళాశాల ప్రధానచార్యులు భాగవతం రఘురామాచార్యులు వసంతపంచమి యొక్క విశిష్టతను ఈ విధంగా తెలిపారు. ప్రతిఏటాది మాఘ శుద్ధ పంచమిని వసంత పంచమి అంటారు. ఈ పవిత్రమైన రోజు చదువుల తల్లి జ్ఞాన స్వరూపిణి శ్రీ సరస్వతి దేవికి అంకితం చేస్తారు. సరస్వతీదేవి పుట్టినరోజు కాబట్టి ప్రత్యేక పూజలు విద్యాభ్యాసం ప్రారంభిస్తారని కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-బనగానపల్లె : మండలం పరిధిలోని యనకండ్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, బీసీ ఇందిరమ్మ దంపతుల ఆశీర్వాదంతో, గ్రామంలోని టిడిపి నాయకుడు, బీసీ మదన భూపాల్ రెడ్డి అదే గ్రామానికి చెందిన సానం నాగశేషుడు కుమార్తె వివాహమునకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతుల పట్ల మోడీ దమనకాండ నశించాలి

విశాలాంధ్ర -ఆత్మకూరు రూరల్ : నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యవసాయ వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికుల కు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని రైతులకు పంట రుణాలు పంట నష్టం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి రైతుల పంటల గిట్టుబాటు ధర చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ 16న దేశవ్యాప్తంగా జరిగే పారిశ్రామిక గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్రకార్యదర్శి ఎం.రమేష్‌బాబు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయం లో సీపీఐ కార్యదర్శి ప్రతాప్ అధ్యక్షతన సీపీఐ ప్రజా సంఘాల ఏఐటీయూసీ, బికేఎంయు, ఏఐకేఎస్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యూల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగాహాజరైన ఏఐటీయూసీ కార్యదర్శి ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్ల పరిపాలనలో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో మోడీ ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ఉపాధిహామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు వేదన 600 చెల్లించాలని, ట్రాన్స్పోర్ట్ కార్మికుల మెడపై పెట్టిన కత్తి హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. భవనిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను కొనసాగించడంలో అధికార ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ట్రాన్స్పోర్ట్ పారిశ్రామిక సమయాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.దేశంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాదిమంది కార్మికులు కనీస వేతానాలు దూరంగా ఉన్నారని తక్షణమే కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఢిల్లీలో రైతుల పంటకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతుల పట్ల కర్కశంగా లాటిచార్జీ అక్రమ నిర్బంధాలు పెట్టడం తగదన్నారు.. రైతు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో పతనం తప్పదని అందుకు 16న జరిగే దేశవ్యాప్త పారిశ్రామిక గ్రామీణ బంద్ లో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఏఐటీయూసీ నాయకులు చాంద్ భాషా, బిసన్నల్లాలు, మహిళా సమాఖ్య నాయకులు స్వాతి, మూర్తు జాబీ తదితరులు పాల్గొన్నారు.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం అందజేత

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోవెలకుంట్లలో బుధవారం త్రిమత ఏకైక గురువు త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో త్రైతసిద్ధాంతం ప్రబోధా సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కు చెందిన కోవెలకుంట్ల కమిటీ సభ్యులు సర్కిల్ ఇన్స్పెక్టర్ జయచంద్ర త్రైతసిద్ధాంత భగవద్గీత ఇచ్చి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి మూడు మతాల సంబంధించిన గ్రంథాలు రాశారని, జీవాత్మ, ఆత్మ పరమాత్మల వివరం నిగూఢంగా ప్రతి మత గ్రంథంలో కలదని దానినే గురువు త్రైత సిద్ధాంతం గా ప్రతిపాదించారు. అని తెలుపగా సంతోషంతో భగవద్గీత గ్రంథం తీసుకుని చదువుతామని చెప్పారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధా సేవా సమితి, కోవెలకుంట్ల కమిటీ సంఘ అధ్యక్షులు జనార్ధన, ఆర్ఎంపీ ఉపాధ్యక్షులు రామసుబ్బారెడ్డి, బి.సూర్యుడు కరెంటు లైన్ మెన్ కమిటీ సభ్యులు మధుసూదన, ఆర్ఎంపీ పి.వెంకటరమణ ఎం.సుబ్బరాయుడు, కే.చౌడయ్య, గవర్నమెంట్ రిటైర్మెంట్ హెల్త్‌డిపార్మెంట, రామసుబ్బయ్య, చౌడయ్య, రామయ్య, సుధాకర, సుబ్బారావు, ఎంసీ.సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

దివ్యమైనరోజు వసంత పంచమి

విశాలాంధ్ర - డోన్ రూరల్ : చిన్నారుల అక్షర అభ్యాసానికి దివ్యమైనరోజు వసంత పంచమి అని శ్రీఅక్షర పాఠశాల కరస్పాండెంట్ డైరెక్టర్లు రామక్రిష్ణ, రఘురాం అన్నారు. ప్రతి ఒక్కరు తమ పిల్లల ఎదుగుదల సరస్వతి దేవి కరుణ కోసం,తల్లిదండ్రులు తమ పిల్లల చదువులకు ఎలాంటి విఘాతం కలగకుండా సరస్వతి దేవి కటాక్షం కోసం వసంత పంచమి నాడు అక్షరాభ్యాసం చేయిస్తే చదువుల తల్లి సరస్వతి దేవి కటాక్షం సిద్దిస్తుస్తుందని తెలిపారు. ప్రతి ఏటా వసంత పంచమి రోజున శ్రీ అక్షర పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, లావణ్య, సునీల్, మాధవి, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా వరప్రదాయని నమోస్తుతే..!

విశాలాంధ్ర - కొత్తపల్లి : మండలంలోని శివపురం గ్రామ శివారులోని నల్లమల అభయారణ్య ప్రాంతంలో వెలసిన ఏపీలో ఏకైక సరస్వతీ క్షేత్రమైన కొలను భారతిదేవీ ఆలయంలో బుధవారం వసంత పంచమి వేడుకలు ఈవో మోహన్, చైర్మన్ వెంకట నాయుడు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కర్నూలు, నంద్యాల జిల్లాలతో పాటు వివిధ జిల్లాల నుంచి వేలసంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయా ప్రాంతాలకు చెందిన భక్తులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించారు. విద్యా వరప్రదాయని నమోస్తుతే అంటూ భక్తిని చాటుకున్నారు. అమ్మవారికిమహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం, సహస్ర నామ కుంకు మార్చన, పుష్పార్చన మహామంగళహారతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీశైలదేవస్థానం సూపరింటెండెంట్ జి.స్వాములు, అర్చకులు సత్యనారాయణ స్వామి, వీరయ్య, రాములు, కొత్తపల్లి ఎంపీపీ కుసుమలత, శివపురం గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ తదితరులు అమ్మవారికి సంప్రదాయ బద్ధంగా పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయంలో అంగరంగ వైభవంగా వసంతపంచమి వేడుకలు నిర్వహించారు.కొలనుభారతి క్షేత్రంలో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారిని 1978 మంది దర్శించు కోగా 42 మంది కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాలు జరుపుకొన్నారు. అమ్మవారి సన్నిధిలో వారి చిన్నారులకు అక్షరాభ్యాస కార్యకసాముహిక అక్షరాభ్యాసాలతో అమ్మ క్షేత్రం పులకించిపోయింది. ఇక్కడ అక్షరాభ్యాసాలు నిర్వహిస్తే చిన్నారుల భవిష్యత్తు ఉత్తమంగా ఉంటుందని, విద్యా బుద్ధులు అమ్మవారి అనుగ్రహిస్తారని భక్తులప్రగాఢ విశ్వాసం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేదపండితుల మంత్రోశ్చరణల నడుమ తల్లి దండ్రులు చిన్నారులకు బీజాక్షరాలు దిద్దించి అక్షరాభ్యాస కార్యక్రమం చేసుకొన్నారు. సుమారు 613 మంది చిన్నారులకు అమ్మవారి దివ్యసన్నిధిలో అక్షరాభ్యాసాలు జరిగాయి.

అమ్మవారి సన్నిధిలో ప్రముఖులు

వసంతపంచమిని పురష్కరించు కొని సరస్వతీ దేవి అమ్మవారిని ప్రముఖులుదర్శించుకున్నారు. కాక నూరు శ్రీశారదపీఠం పీఠాధిపతి శివయోగేంద్ర సరస్వతి అమ్మవారిని దర్శించుకొని విశేష పూజాకార్యక్రమాలు చేసుకొన్నారు. జూటూరు స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసుకొన్నాడు. అనంతరం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త దారా సుధీర్, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, వైఎంపీపీ సింగారం వెంకటరమణ, వైసీపీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి కో-ఆప్షేడ్ మెంబర్ మహమ్మద్స్,నాయకులు పాల్గొన్నారు.

కమ్మేస్తున్న తెల్ల దుమ్ము.. ఇక్కట్లు పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : పరిశ్రమలొస్తే అభివృద్ధి దేవుడికెరుగు పర్యావరణానికి మాత్రం తీవ్ర నష్టం కలుగుతున్నది. పరిశ్రమల నుండి వెలువడే విష వాయువులతో పాటు దుమ్ము ధూళితో ప్రజలకు మాత్రం కష్టాలు తప్పడం లేదు. పర్యావరణ నిబంధనలను యదేచ్ఛగా ఉల్లంఘిస్తున్న పట్టించుకునే అధికారులు దరిదాపుల్లో కూడా కనబడడం లేదు. పరిశ్రమల దాష్టికాలతో పర్యావరణానికి తీవ్ర నష్టం కలగడంతో పాటు ప్రజాఆరోగ్యం దెబ్బతింటున్నది. మండలంలోని తుమ్మలపెంట సమీపంలో ఉన్న ఆదిత్య బిర్లా అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నది. తుమ్మలపెంట - గోరుమానుపల్లెకు వెళ్లే రహదారి పక్కన కన్వర్ట్ బెల్ట్‌స్టాకర్ పాయింట్ వద్ద విపరీతంగా తెల్ల దుమ్ము వెలువడుతున్నది. దీంతో ఆప్రాంతమంతా తెల్లనిదుమ్ముతో కప్పేయ బడింది.చుట్టూ ఉన్న చెట్లు, మొక్కలను కూడా గుర్తుపట్టలేని విధంగా దుమ్ము పడింది. రహదారిపై రాకపోకలు సాగించే వాహనదారులు ప్రజలు కూడా తీవ్రఇబ్బందులు పడుతున్నారు.తెల్లని దుమ్ము చుట్టుపక్కల వ్యాపించ కుండా నీటితో సంరక్షించే చర్యలు కూడా యాజమాన్యం చేపట్టకపోవడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. పర్యావరణాన్ని ప్రజా ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నేడుతున్న యాజమాన్యంపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పాటు, పర్యావరణ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-చాగలమర్రి : 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా 40 వ జాతీయ రహదారిపై గల స్థానిక టోల్ ప్లాజా ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని టోల్‌ప్లాజా హెడ్ మదన్ మోహన్,ప్రాజెక్ట్ మేనేజర్ అరుణ్ రాజ్, టోల్ ప్లాజా మేనేజర్ పరదీప్ మాలిక్,మేనేజర్ యాకుబ్‌లు ప్రారంభించారు.ఈసందర్భంగా కర్నూలుకు చెందిన వైద్యశాలకు చెందిన వైద్యులు రుక్సానా, అబ్దుల్ సమ్మద్‌లు రహదారిపై ప్రయాణించే సుమారు 400 మంది ప్రయాణీకులకు,వాహనదారులకు కంటి పరీక్షలు, గుండెసంబంధిత పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. అనంతరం టోల్ ప్లాజా అధికారులు మాట్లాడుతూ టోల్ ప్లాజా ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో పారా మెడికల్ వైద్య సహాయకులు అబ్దుల్ కళాం,టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

18న గోరుకల్లు నీళ్లు బేతంచెర్లకు-చైర్మన్ చలంరెడ్డి

విశాలాంధ్ర-బేతంచెర్ల : ఈ 18న (ఆదివారం) గోరుకల్లు రిజర్వాయర్ నుండి శుద్ధజల నీరు బేతంచెర్లకు రాబోతోందని నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం దుర్గా పేటలోని సిద్ధప్పగుడి వద్ద గల వాటర్ ట్యాంకులు మరియు నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలనుపరిశీలించి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లా డుతూ గోరుకల్లు రిజర్వాయర్ నుండి రూ.351 కోట్ల నిర్మించిన వాటర్ గ్రిడ్‌పనులు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహాయ సహకారాలతో పూర్తి చేయడం జరిగిందన్నారు. ఆదివారం నీరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని, సంబంధింత అధికారులు బేతంచర్లలోని నీటి ట్యాంకులు సిద్ధ చేయాలని, ఏమైనా మరమ్మతులు ఉంటే వాటి పనులు సైతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖర్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు రాజు, రాజునాయక్, కాం ట్రాక్టర్ పుల్లయ్య, వైసీపీ నాయకులు శ్రీనివాసులు, రమేష్, ఉయ్యాల వాడ భాస్కర్, మురళి, వైసీపీ ఎస్సీసెల్ డోన్ నియోజకవర్గ మాని టరింగ్ సభ్యులు తిక్క వెంకటేశ్వర్లు, సుందర్ రాజులు పాల్గొన్నారు.

ఆర్థిక సంఘం నిధులు విడుదల

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ : 2023- 24 ఆర్థిక సంవత్సరం సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరైనట్లు ఈవోపీఆర్డి వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. పంచాయతీల వారీగా అల్లూరు రూ. 4, 76,216, బోడెమ్మనూరు రూ.3,10,786, గోవిందపల్లె రూ.1,06, 906, హరివరం రూ.5,94,904లు, ఇంజెడు రూ.3,30, 936, కాకరవాడ రూ.2,12,690, కొండపల్లి రూ.2,10,016, మాయలూరు రూ.3,40,689, నర్సిపల్లి రూ. 2,02,071, పడిగేపాడు రూ.1,10, 759, పెద్దయమ్మనూరు రూ.3,32,895, పుచ్చకాయలపల్లె రూ.93, 320,ఆర్.జంబులదిన్నె రూ. 3,48,380, ఆర్.పాంపల్లె రూ. 2,41, 986, రూపనగుడి రూ. 1,62,264, సర్వాయిపల్లె రూ. 2,33,455, ఎస్.కొత్తపల్లి రూ. 82,216, సుద్దమల్ల రూ. 1,41,297, తుడుమల దిన్నె రూ. 2,97,863, ఉయ్యాలవాడ రూ. 8,48,753లు కేటాయించడం జరిగిందన్నారు. ఈ నిధులను సర్పంచ్ల అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు గ్రామసభలు ఏర్పాటు చేసుకొని వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంచినీటి కోసం వినియోగించాలని సూచించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

OFFICE OF THE BETHAMCHERLA NAGARAPANCHAYAT
e-Procurement Tender Notice

The Municipal Commissioner, Bethamcherla Nagarapanchayat, Nandyal Dist., Andhra Pradesh State, inviting Tenders vide, Tender Notice No.
Roc.No. 375/ Special Grants /2022-23/2024-E1, Dated. 14-02-2024 in Bethamcherla Nagarapanchayat.

1. Total No. of works	: 2 works under Special Grant 2022-23 and MP Lads.
2. Total value of works	: 16 Lakhs under Special Grant 2022-23 and MP Lads.
3. Name of Works	: Community Hall And Market Plot Form in BetamCherla NP.

The First call Bid can Download on AP e-Procurement portal from 14-02-2024 to 28-02-2024 (15:30 Hrs)
Due date for submission of bid 28-02-2024 @ (16:00 Hrs).
Bid Opening Date 29-02-2024 @ (16:30 Hrs).
Please visit www.apeprocurement.gov.in portal for further details.
Name & address of the officers to Contact: Municipal Commissioner : 9110520903. Municipal Engineer : 8436808077 48

Municipal Commissioner
Bethamcherla Nagarapanchayat

Pay water charges & property tax and D&O trade license fees, encroachment fees and cooperate in the Developmental Activities in Bethamcherla Nagarapanchayat.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు,గురువారం 15, ఫిబ్రవరి 2024

ఉల్లిందకొండ కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి ప్లాంట్

▶▶110 కోట్లతో ప్లాంట్ ఏర్పాటు

▶▶జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

విశాలాంధ్ర - కల్లూరు : ఉల్లిందకొండ గ్రామంలో 110 కోట్ల రూపాయల వ్యయంతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారని, ఇటువంటి పరిశ్రమల ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి పలు జిల్లాల్లో శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడంతో పాటు కర్నూలు జిల్లాలోని ఉల్లిందకొండ గ్రామంలో రిలయన్స్ బయో ఎనర్జీ సంస్థ ద్వారా ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి ప్లాంట్ కు వర్చువల్ విధానం ద్వారా పరిశ్రమలు, పెట్టుబడులు-వాణిజ్యం, మౌలిక సదుపాయాల మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్లోబల్ సమిట్ ఇన్వెస్టిమెంట్ అగ్రిమెంట్ ప్రకారంలో భాగంగా జిల్లాలోని ఉల్లింద కొండ గ్రామంలో సుమారు 110 కోట్ల రూపాయల పెట్టుబడితో 20 ఎకరాల విస్తీర్ణంలో రిలయన్స్ బయో ఎనర్జీ సంస్థ ద్వారా కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి ప్లాంట్ పరిశ్రమ స్థాపనకు మంత్రి వర్చువల్ విధానం ద్వారా భూమి పూజ చేశారన్నారు.రాష్ట్రంలో తొలి దశలో జిల్లాతో పాటు కాకినాడ,విజయవాడ,రాజమండ్రి,నెల్లూరు వంటి ప్రాంతాలలోని 8 స్థానాల్లో 1,024 కోట్ల రూపాయల పెట్టుబడితో 302 ఎకరాల విస్తీర్ణంలో కంప్రెస్డ్ న్యాచురల్ బయోగ్యాస్ ఉత్పత్తి ప్లాంట్ లను ఏర్పాటు చేయనున్నారని కలెక్టర్ తెలిపారు. సేంద్రీయ, వ్యవసాయ ముడి పదార్థాలతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఏపిఐఐసి జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, పరిశ్రమల శాఖ జిఎం మారుతి ప్రసాద్, పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమణ రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజమహేంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

64వ వార్షిక కాన్ఫరెన్స్ కు బండారి ధనుంజయ ఎంపిక

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : కడప లోని యోగివేమన యూనివర్సిటీ నందు డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగం నుంచి పొట్లపాడు గ్రామానికి చెందిన బండారు ధనుంజయను ఎంపిక చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం విలేకరులతో మాట్లాడుతూ దేవనకొండ మండలం పొట్లపాడు గ్రామానికి చెందిన బండారి ధనుంజయ కడపలోని యోగి వేమన యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగంలో తమ గురువు అయిన ప్రొఫెసర్ శ్రీనివాసులు బైనేని దగ్గర భారత దేశంలోని "గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి పెరుగుదల" అనే అంశంపై పిహెచ్డి (పరిశోధన) చేస్తున్నారని పేర్కొన్నారు.అయితే 2024 మార్చి 29 నుంచి 31 వరకు హైదరాబాదులోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదులో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఇండియన్ సొసైటీ ఆఫ్ లేబర్ ఎకనామిక్స్ (ఐఎస్ఎల్ఈ) 64వ వార్షిక కాన్ఫరెన్స్ జరగనుందని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ లో దేశ, విదేశాల నుంచి ప్రొఫెసర్లు, ఎకనామిస్టులు,మేధావులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ లో బండారి ధనుంజయ "భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాల పెరుగుదల" అనే అంశంపై ఉపన్యాసిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి కడపలోని వైవియూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగం నుండి తనను ఎంపిక చేయడం గర్వించదగ్గ విషయమని బండారి ధనుంజయ తెలిపారు. తనకు సహకరిస్తున్న తన గురువు అయిన ప్రొఫెసర్ శ్రీనివాసులు బైనేని గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

విద్యుత్ శాఖ ఏఈపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : విద్యుత్ సమస్యలను గాలికి వదిలేసిన విద్యుత్ శాఖ ఏఈ సుబ్బయ్యపై చర్యలు తీసుకోవాలంటూ బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని ఆదోని ప్రధాన రహదారిపై రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో ఏఈ ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ సబ్ స్టేషన్ కు వెళితే అందుబాటులో ఉండరని విమర్శించారు. ఏఈ కార్యాలయానికి ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు పోతాడో ఎవరికి తెలియదన్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు వస్తే పరిష్కారించే వారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు బోర్లకు కరెంటు కోసం డీడీలు కడితే అధికారులు రైతుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. చిన్నకడబూరు గ్రామంలో విద్యుత్ సమస్యలు వస్తే లైన్ ఆపరేటర్ మునెప్ప డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇదేమని పేద రైతులు అడిగితే మీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకోండి అంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే లైన్ ఆపరేటర్ మునెప్ప విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిక్కన్న, హనుమంతు, నాగరాజు, దస్తగిరి,వీరేష్,రామాంజి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ దేవర మహొత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కల్లూరు : పెద్దమ్మ దేవర మహొత్సవ వేడుకలు ఉలిందకొండ గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రజలు నిర్వహించుకున్నారు. ఈ మేరకు మండల పరిధిలోని ఉలిందకొండ గ్రామంలో దశాబ్దాల తర్వాత పెద్దమ్మ దేవర వేడుకలు గ్రామ పెద్దల సమక్షంలో మంగళవారం నిర్వహించారు.అందులో భాగంగా 13,14 తేదీలలో రెండు రోజులపాటు గ్రామంలో దేవర మహొత్సవాలు భక్తులు కుటుంబ సమేతంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక, బెంగళూరు తదితర రాష్ట్రాల నుండి భక్తులు గ్రామానికి ప్రత్యేక వాహనాల్లో తరలివచ్చి పూజ కార్యక్రమాలు నిర్వహిం చుకుని వేడుకల్లో పాల్గొన్నారు. అమ్మవారికి బలిచ్చేందుకు గత కొన్ని నెలల నుండి ప్రత్యేకంగా పెంచి పోషించిన దున్నపోతులను పొట్టేళ్ల మేకపోతులు తదితర వాటిని బలిచి గ్రామదేవతలకు మొక్కు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛన సంఘటనలు జరగకుండా ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉలిందకొండ ఎస్సై నరేష్ తన సిబ్బందితో ప్రత్యేక బంధక నిర్వహించి ప్రశాంతంగా వేడుకలు జరిగేలా ఏర్పాట్లు చేశారు.

బంద్ జయప్రదంకై కరత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-పత్తికొండ : ఈనెల 16న గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి. రాజా సాహెబ్ పిలుపునిచ్చారు. బుధవారం ఏపీ రైతు సంఘం నాయకులు పట్టణంలోని కొండగేరి లో రైతులను కలుసుకొని కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ విధానాలు దేశానికి ప్రమాదకరంగా మారాయని, ప్రధాన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు పూనుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 44 కార్మిక చట్టాలను కేవలం నాలుగు కోడ్ లుగా కుదించి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. 16న జరిగే గ్రామీణ బందులో అన్ని వర్గాల ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, విద్యార్థి, యువజన సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఉమాపతి, గౌరవ అధ్యక్షులు కారన్న, రైతు సంఘం నాయకులు ఎం కే సుంకన్న, రవి, శ్రీరాములు, పులి శేఖర్, నాగభూషణం, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేందుకు చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - ఆస్పరి : జగనన్న గృహనిర్మాణ పథకం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు మంజూరైన లబ్ధిదారులంతా సకాలంలో నిర్మాణాలను పూర్తి చేసుకునే విధంగా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని ఆలూరు హౌసింగ్ డిఈ నాగభూషణం సూచించారు. బుధవారం స్థానిక హౌసింగ్ కార్యాలయంలో హౌసింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ డిఇ మాట్లాడుతూ ఎన్నికలతో సంబంధం లేకుండా పెండింగ్ లో ఉన్న ఇంటి నిర్మాణపు పనులన్నీ కూడా కాలంలో పూర్తి చేయించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తమ పనితీరును మార్చుకోవాలని, అలాగే నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులకు సకాలంలో బిల్లులను మంజూరు చేయడంతో పాటు, ఇసుక, ఐరన్, సిమెంట్ వంటి వాటిని ప్రభుత్వమే అందజేస్తుందని లబ్ధిదారులకు వివరించాలన్నారు. బాధ్యతతో తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు హుసేని భాష, వెంకటేశ్వర్లు వివిధ సచివాలయ కేంద్రాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

జిల్లాలో 2 పోలీసు ఔట్ పోస్టుల ఏర్పాటు

విశాలాంధ్ర - కర్నూల్ క్రైమ్ : కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు ఎయిర్ పోర్టు వద్ద పోలీసు ఔట్ పోస్టు మరొకటి మంత్రాలయం దేవస్థానం దగ్గర ఒక టూరిస్టు పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఏయిర్ పోర్టు వద్ద ప్రముఖుల భద్రత ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓర్వకల్లు ఎయిర్ పోర్టు నందు పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటు కు అనుమతి ఇచ్చింది. అదే విధంగా కర్నూలు జిల్లా మంత్రాలయం దేవస్థానంకు వచ్చే భక్తులు, పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా ఏపి ప్రభుత్వం టూరిస్టు పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. ఓర్వకల్లు పోలీసు ఔట్ పోస్టు, మంత్రాల యం దేవస్థానం దగ్గర టూరిస్టు పోలీసు ఔట్ పోస్టులలో భద్రత, రక్షణ పరంగా ఇన్ స్పెక్టర్ స్థాయి అధికారిని స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా తగినంత పోలీసు సిబ్బందితో 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్.విజయరావు ఐపియస్ బుధవారం ఒకప్రకటనలో తెలిపారు.

గ్రామీణ బంద్ పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప

విశాలాంధ్ర - వెల్దుర్తి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ప్రజానీకానికి కార్మిక దర్శక చట్టాలను కాలరాస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16నతల పెట్టిన గ్రామీణబందును జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్పపిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మాధవస్వామి అధ్యక్షతన సిపిఐ,ప్రజాసంఘాల సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నెప్ప, సిపిఐ మండల కార్యదర్శి టి కృష్ణ, ఆటో యూనియన్ జిల్లా నాయకులు ఏసన్న,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగమద్దయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు చట్టాలను, కార్మిక చట్టాలను,కాల రాస్తుందని అన్నారు.ప్రధానమంత్రి మోడీ కేంద్రం లోని ప్రభుత్వ రంగ ఆస్తులను, కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టుతున్నాడని, వారి కోసమే ప్రత్యేకమైన చట్టాలను తీసుకొస్తున్నారని వారు ధ్వజమెత్తారు. రైతుల భూములను లాక్కునే విధంగా,పారిశ్రామిక రంగంలో సమ్మెలు చేయకూడదనే విధానాన్ని తీసుకువస్తున్నాడని వ్యతిరేకించారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి డీ.రాజు,పట్టణ కార్యదర్శి గిరి, రైతు సంఘం అధ్యక్షుడు బాలు, రాజు,మధవకృష్ణ,వెంకటేష్, రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాలరాజు,మాధవ్ కృష్ణ ,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చచిన్నమదులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-హెాలగుంద : హొళగుంద మండల కేంద్రంలో బుధవారం సిద్దేశ్వర స్వామి రైస్ మిల్ ఆవరణంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎంమండల కార్యదర్శి వెంకటేష్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి రంగన్న మాట్లాడుతూ భారతదేశంలో రైతన్నలు తమ పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ కార్యక్రమం సమావేశంలో రైతు సంఘం నాయకుడు కృష్ణ సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజ్ ,సిపిఐ సిపిఎం రైతు సంఘం నాయకులు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ నిర్వహించిన వామపక్ష రైతు కార్మిక సంఘాలు

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : ఫిబ్రవరి 16న గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ ఎమ్మిగనూరు పట్టణంలో బుధవారం వామపక్ష రైతు సంఘాలు, కార్మిక సంఘాలు కలసి శ్రీనివాస టాకీస్ దగ్గర నుండి ప్రారంభమై షరాఫ్ బజార్ ఎద్దుల మార్కెట్ శివ సర్కిల్ సర్కిల్ మార్కెట్ యార్డ్ నుండి సోమప్ప సర్కిల్ వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రైతు కార్మిక సంఘాల నాయకులు పంపన్న గౌడ్ గోవిందు ప్రసాద్ హనుమంతులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 16 ఫిబ్రవరి 16 గ్రామీణ భారత్ బంద్ చేపడుతున్నామని పట్టణంలోని ప్రజలు రైతులు కార్మికులు ఉద్యోగస్తులు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు అందరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి నాయకులు తిమ్మ గురుడుఏవైఎఫ్ జిల్లాఉపాధ్యక్షులు రాజీవ్ రైతు సంఘం నాయకులు శాంతప్ప వీరేష్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆస్పరి : బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఈనెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని వామపక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, సిపిఎం మండల కార్యదర్శి హనుమంతులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్, మతతత్వ విధానాలను, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తామన్నారు.ఈ సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శిలు రంగన్న, రంగస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాలకృష్ణ, మండల అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, బ్రహ్మయ్య, సిపిఐ సీనియర్ నాయకులు అంజన్నయ్య, ఉరుకుందప్ప, ఏఐవైఎఫ్ నాయకులు బాలు, బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతులు దగ్ధం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి చిత్తశుద్ధి లేదని టీడీపీ విభిన్న ప్రతిభావంతుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప చెప్పారు. బుధవారం కర్నూలు కలెక్టరేట్ గాంధీ విగ్రహం వద్ద జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం టీడీపీ విభిన్న ప్రతిభవంతుల విభాగం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ ప్రతులను తగులబెట్టి విభిన్న ప్రతిభావంతులు నిరసన తెలిపారు. ఆర్పిడబ్ల్యుడి ఆక్ట్ 2016 ప్రకారం కేంద్ర బడ్జెట్లో 5 శాతం రాష్ట్ర బడ్జెట్లో 5శాతం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించవలసి ఉన్న ఆదిశగా చర్యలు లేవని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2016 చట్టాన్ని అమలు చేస్తున్నామని చెప్తూ వాస్తవ రూపంలో చూస్తే విభిన్న ప్రతిభావంతుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు.గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో విభిన్న ప్రతిభావంతులకు ఉపాధి కరువైందని,దాదాపుగా 80 శాతం విభిన్న ప్రతిభావంతులు కుటుంబ సభ్యులతోనూ సమాజంలోనూ చిన్న చూపు గురై అవమానాలు తట్టుకోలేక అనేకమంది ఆత్మహత్య చేసుకుంటున్నారని చెప్పారు.విభిన్న ప్రతిభావంతుల హక్కులను, చట్టాలను, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేసి విభిన్న ప్రతిభావంతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభవంతుల విభాగం జిల్లా అధ్యక్షులు కుమ్మరి మద్దిలేటి, మక్బూల్ బాషా, భగవంతుడు, జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సురేష్ నాయుడు,వీరాంజి, సూరి, సురేష్, భాస్కర్, పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రస్తుత సంవత్సరం 2023-24 సంవత్సరం చదువుతున్న ఏడుగురు విద్యార్థిని, విద్యార్థులు దేశంలోని అత్యంత ప్రతిసాత్మకమైన జేఈ ఈ మెయిన్స్ పోటీ పరీక్షల్లో విజయం సాధించినట్లు ప్రిన్సిపల్ సి.సుంకన్న బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల సిబ్బందితో విద్యార్థిని విద్యార్థులు పి మౌలాలి,బి అరవింద, ఎం సూరి ప్రకాష్ నాయక్ ,హర్షవర్ధన్, ఎం ఉష, కే మహేష్ జేఈఈ మెయిన్స్ లో సాధించినట్లు వారు తెలిపారు. విద్యార్థి విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు. విద్యార్థిని విద్యార్థులు కళాశాల సిబ్బంది. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వల్ల విద్యార్థి విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌లో సాధించారని వారు తెలిపారు. మంచి భవిష్యత్తులో విద్యార్థినీ విద్యార్థులు నిలబడాలని వారు వారికి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలు శాశ్వతం కాదు

విశాలాంధ్ర-హొలగుంద: రాజకీయాలు ఎప్పుడు శాశ్వతం కావని రాజకీ య నాయకుడికి ఓర్పు, సహనం ఎంతో అవసరమని ఆతురతను దూకు డును తగ్గించుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు మార్లమడకి రోడ్డు నిర్మాణానికి బుధవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం భూమి పూజ చేసి జెసిబి యంత్రం ద్వారా పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను 20 ఏళ్ల రాజకీయ జీవితాన్ని గడపానని ప్రజల ప్రేమానురాగాలు ఆప్యాయత అభిమానంతో నియోజకవర్గ అభివృద్ధి చేశానని అన్నారు ప్రజలు తనను ఎప్పుడూ మంత్రిగా చూడలేదని ఒక కుటుంబ సభ్యుడిగా చూశారని అలాగే తాను కూడా మంత్రి కాకుండా కుటుంబ సభ్యులవలె ఉన్నానని స్పష్టం చేశారు ప్రజలు వైకాపా కార్యకర్తలు నాయకులు అందరి సహకారంతో రాజకీయంగా అంచలంచలుగా ఎదిగానని ఎప్పటికీ ఎన్నటికీ గుమ్మనూరు చరిష్మా తగ్గేది లేదని పేర్కొన్నారు ప్రతి రాజకీయ నాయకుడు ప్రజలను ప్రేమించే తత్వ గుణాలను పెంచుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెనుకబడిన ఆలూరు నియోజక వర్గన్ని ప్రత్యేక దృష్టి పెట్టి ఆస్పరి, ఆలూరు, దేవనకొండ, హొలగుంద మండలాల్లో సరిహద్దులో ఉన్న రోడ్ల మరమ్మతుకు 21 కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేశారని కొనియాడారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రం అప్పుల పాలైందని అయినా లెక్కచేయకుండా ముఖ్యమంత్రి ప్రజల సంక్షేమం కోసం నవరత్నాల పేరిట అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకున్న ఘనుడని అన్నారు. మార్లమడికి రోడ్డు అధ్వానంగా ఉండడం వల్ల కర్ణాటక భక్తులు ప్రజలు బంధువులు రాకపోకలు చేయలేక తీవ్ర ఇబ్బంది పడ్డారని అన్నారు. గతంలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్ ముందుకు రాలేదని అయితే ఇప్పుడు ఐదు కోట్ల 34 లక్షల రూపాయలు పంచాయతీరాజ్ ప్లాన్ నిధులు మంజూరయ్యాయని నాలుగు నెలల్లో పై రోడ్డు నిర్మాణం పూర్తి అవుతుందని స్పష్టం చేశారు. ప్రతి సచివాలయానికి 40 లక్షల రూపాయలు మంజూరయ్యాయని దీని ద్వారా గ్రామాభివృద్ధి చేపట్టామని అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని నాయకులకు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహాయంతో నియోజకవర్గ అభివృద్ధి పనులుచేపట్టానని అందుకు కృతజ్ఞతలు తెలిపారు రాజకీయంగా ఎదగడానికి సహకరించిన వారి రుణాన్ని జన్మలో మరువలేనని అన్నారు. కార్యక్రమంలో ఈఈ వెంకట ప్రసాద్, డి ఈ భాస్కర్, ఏఈ చంద్రశేఖర్, ఆలూరు తాలూకా వైకాపా నాయకుడు గుమ్మనూరు నారాయణస్వామి, మండల కన్వీనర్ ఎం షఫీ ఉల్లా, సింగల్ విండో చైర్మన్ మల్లికార్జున, ఎంపీటీసీలు మల్లికార్జున, శివన్న, ఉరుకుందప్ప, జడ్పిటిసి లింగప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ, వైకాపా నాయకులు ఎం రమేష్, చెలువాది పంప, ఈసా,శేషప్ప,కేంచప్ప, హనుమప్ప, మల్లయ్య, వీర నాగప్ప, సోమప్ప, వైకుంఠ, సర్పంచి వెంకటరెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, ఎండిఓ ఆజా ద్, ఎస్సైలు పెద్దయ్య నాయుడు, నరేంద్ర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ఆధార్ పై డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ

విశాలాంధ్ర - కర్నూలు జిల్లా పరిషత్ : కర్నూలు జిల్లాలోని అన్ని గ్రామాల సచివాలయంలో పనిచేస్తున్న 114 మంది డిజిటల్ అసిస్టెంట్లకు ఆధార్ కార్డు సవరణలపై ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. బుధవారం కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో ఆధార్ కార్డు యూఐడిఐ స్టేట్ అసిస్టెంట్ మేనేజర్ జావేదు డిజిటల్ అసిస్టెంట్లకు ఆధార్ కార్డు అప్డేట్ సవరణలపై అవగాహన కల్పించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమానికి, గుర్తింపు కార్డుగా ఆధార్ను ప్రామాణికంగా మారింది. అందరికీ ఆధార్ సేవలు అవసరం అవుతుంది కావున, ప్రజలకు అందుబాటులో ఆధార్ సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రతి పనికి ఆధార్ కార్డు అవసరం కావడంతో ఆధార్ ప్రాముఖ్యతను వివరిస్తూ అందులో ప్రజలకు గ్రామ, వార్డు సచివాలయంలోనే ఆధార్ ఆధార్ కార్డు అందించే విధంగా డిజిటల్ అసిస్టెంట్లు నైపుణ్యత కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆధార్ సెట్ అసిస్టెంట్ మేనేజర్ దామోదర్, స్టేట్ కోఆర్డినేటర్ కెవి విద్యాసాగర్, డిఎల్ డి ఓ బాలకృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, జిల్లా లోని దాదాపు 100 మంది డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల లో సూడి గాలి పర్యటన

విశాలాంధ్ర - గోనెగండ్ల : గోనెగండ్ల మండల పరిధిలోని బుధవారం గంజిహళ్లి, బైలుప్పుల, గ్రామాల్లో సూడి గాలి లా డాక్టర్ మాచాని సోమనాథ్ పర్యటించారు.గంజిహళ్లి గ్రామంలో టిడిపి నాయకులు రంగారెడ్డి,పెద్ద లక్ష్మన్న, మాజీ సర్పంచ్ లు పెద్దయ్య,మాదన్న, మాజీ ఎంపీటీసీ గంజలయ్య, సుధాకర్, నరసింహ గౌడు లను డాక్టర్ మాచాని సోమనాథ్ వారిని కలిశారు. అలాగే బైలుప్పుల గ్రామంలో బోయ లక్ష్మి నారాయణ, వార్డు సభ్యులను డాక్టర్ మాచాని సోమనాథ్ కలిశారు.డాక్టర్ మాచాని సోమనాథ్ వీరితో మాట్లాడుతూ టీడీపీ బీసీ సామాజిక వర్గానికి ఎమ్మెల్యే టీకేట్ వస్తే నేను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.నాకు టీకేట్ వస్తే మీరందరూ సహకరించాలని టీడీపీ నాయకులను కోరారు. డాక్టర్ మాచాని సోమనాథ్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ,ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఉంటాయి అని అన్నారు.అనంతరం గంజిహళ్లి గ్రామంలో వెలసిన బడేసా సాహెబ్ స్వామి కి ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ కేవీ కృష్ణారెడ్డి, ఎమ్మిగనూరు వెంకటేశ్వర రెడ్డి,టీంకు, ఆచారి, పాల్గొన్నారు.

ఆలయ పుణరుద్ధరణ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక జగన్నాథ గట్టుకు వెళ్ళుదారిలో రిడ్జ్ స్కూల్ పరిసరాలలో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమాన్ని రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి పుల్లయ్య చేపట్టారు. ఈ ఆలయాన్ని పునర్నిర్మాణము చేయించి విగ్రహ ప్రతిష్ట కలశ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ట చేపట్టడం జరిగింది. ఎంతో భక్తి శ్రద్దలతో ఎంతో మంది భక్తుల సమక్షంలో అద్భుతంగా ఈ ఆలయ జీర్ణోద్దరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ భక్తుల కోరిక మేరకు వారి మనోభిష్టము మేరకు ఈఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టామని, భగవంతుడు మాకు ఈ చక్కటి అవకాశాన్ని కల్పించడం నిజంగా మా పూర్వజన్మ సుకృతమని చెప్పారు.ఈ అభయాంజనేయ స్వామి లక్ష్మీపురం గ్రామ ప్రజలను జగన్నాథ గట్టుకు వెళ్లే భక్తాదులను అందరినీ చల్లగా చూడాలని, ఈ ప్రాంతమంతా పాడిపంటలతో తులతూగాలని భగవంతుని యొక్క చూపు అందరిపై చల్లగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో గూడూరి పుల్లయ్య, కర్నూలు మాజీ శాసనసభ్యులు ఎస్వీ మోహన్ రెడ్డిసతీమణి కర్నూలు కోపరేటివ్ బ్యాంక్ జిల్లాఅధ్యక్షురాలు విజయమ్మ, డాక్టర్ కె.వి సుబ్బారెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భగీరథ రెడ్డి, లక్ష్మీపురం గ్రామ పెద్దలు,భక్తాదులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు సిగ్గు సిగ్గు..
నీచ రాజకీయాలకు తెరలేపిన వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : రేపు రాష్ట్ర ముఖ్యమ ంత్రి కర్నూలు పర్యటనను దృష్టిలో ఉంచుకొని "మెగా డీఎస్సీ ద్వారా 26 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలన్న డిమాండ్‌తో ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇస్తారనే సమాచారం మేరకు ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వై. మధుబాబు, కె.భాస్కర్ లను దేవనకొండ పోలీసులు బుధవారం నాడు ముందస్తు గా అదుపులోకి తీసుకొని స్టేషన్లో ఉంచడం జరిగిందన్నారు. విద్యారంగ, నిరుద్యోగ హక్కులకై పోరాటాలు నిర్వహిస్తే ముందస్తు నోటీసులు ఇచ్చి అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్య అని సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం. నరసరావు ఖండించారు.

ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దాలని మండల విద్యాధికారులు సువర్ణ సునియం, రామ్మూర్తి ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రికార్డులు, ఉపాధ్యా యుల హాజరు రిజిస్టర్,బోధన పద్ధతులు పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళిక, ఉపాధ్యాయుల డైరీ తదితర వాటిని తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని వంట ఏజెన్సీని ఆదేశించారు. ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరు కావాలని, ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు.

సచివాలయం రైతుభరోసా కేంద్రాలు ప్రారంభించిన శాప్ చైర్మన్ బైరెడ్డి

విశాలాంధ్ర- నందికొట్కూరు : వైసీపీ పాలనలో సీఎం జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాసంక్షేమం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన కొనసాగుతోందని ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని బిజినవేములలో వైసీపీ మండల కన్వీనర్,సర్పంచు రవియాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలో చేపట్టిన అభివృధి పనుల కార్య క్రమాలు చేపట్టారు. వైసీపీ నియోజవర్గ సమన్వయకర్త అసెంబ్లీ అభ్యర్థి డా. సుధీర్ దార, ఎంపీపీ మురళి కృష్ణారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బైరెడ్డి సిద్ధార్థరెడ్డి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఉద్దేశించి బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు నేరుగా గ్రామాల్లోని ప్రజలకు చేరవేయుటకు సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిం చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. త్వరలో జగరనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదం మరోసారి సీఎం జగనన్న కు ఉండాలని వారు ఆకాంక్షించారు.
కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్యకు ఘన నివాళులు-కలెక్టర్ శ్రీనివాసులు

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నంద్యాల కలెక్టర్ కార్యాలయం నందు కీర్తిశేషులు ఉమ్మడి రాష్ట్రాల దళిత ముఖ్యమంత్రి అయిన దామోదరం సంజీవయ్యకు కలెక్టర్ శ్రీనివాసులు మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలతో నివాళులర్పించారు. బుధవారం మాజీ ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య103వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆయన చేసిన సేవలను స్మరించుకొని జయంతి వేడుకలను ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రం సంయుక్తంగా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలను జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు కొనియాడారు. ముఖ్యంగా దళిత కుటుంబానికి చెందిన దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెదపాడు గ్రామంలో మునయ్య సుంకులమ్మ దంపతులకు 1921 సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన చివరి సంతానంగా జన్మించారన్నారు. మద్రాసు,ఆంధ్ర రాష్ట్రం కలిసినప్పుడు తొలి దళిత ముఖ్యమంత్రిగా కొనసాగి ఎన్నో సేవలు చేసినఘనత ఆయనకే దక్కిందన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఎన్నో పదవులు చేశారన్నారు. 1972వ సంవత్సరం మే 8వ తేదీన మరణించారన్నారు. సంజీవయ్య కంటే ముందుగా ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రిగా నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి పనిచేయడం జరిగిందన్నారు.అందువల్ల దామోదరం సంజీవయ్య చేసిన సేవలను దళితులతో పాటు ప్రతి పౌరుడు ఆయనను మరువలేరన్నారు.తొలిదళిత ముఖ్యమంత్రిగా ఉండడం వల్ల దళితులు గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం జ్యోతి వెలిగించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎ.పద్మజ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, దళిత సంఘాల నాయకులు మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బెల్లం రాజకుమార్, గోస్పాడు మండలం దళితసంఘం నాయకులు కృష్ణ,శ్రీనివాసులు, వంకి రామచంద్రుడులు మాట్లాడుతూ ఒకదళిత కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా ఎదిగి ఉన్నత పదవులు అలంకరించి దేశానికి ఎనలేని సేవ అందించారన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవలందించడంతో పాటు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అందరి మన్ననలను పొందారన్నారు. సమాజానికి, వెనుకబడిన వర్గాలకు ఎంతో సేవ చేశారని, ప్రతి ఒక్కరు ఆయన బాటలో నడవాలన్నారు. జయంతి వేడుకల్లోదళిత నాయకులు జాన్సన్, మహేశ్వరి, గుర్రపు లక్ష్మి తదితరులు దామోదరం సంజీవయ్య సేవలను కొనియాడుతూ అంబేద్కర్ విగ్రహస్థాపనకు స్థలాన్ని కేటాయించాల్సిందిగా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సి. సలోమి, దిలీప్ రాజు, శ్రీనివాసులు, జీవన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

విశాలాంధ్ర - నంద్యాల : శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురురాజా ఓపెన్ ఆడిటోరియం నందు అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు స్కూల్ డైరెక్టర్ పి.షేక్షావలిరెడ్డి తెలిపారు. ఈపర్వదినాన్ని పురస్కరించుకొని సరస్వతి కళామతల్లికి వేద పండితుల సమక్షంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. చిన్నారులకు గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డా.పి. దస్తగిరిరెడ్డి, డైరెక్టర్ మౌలాలిరెడ్డి ఓం నమశ్శివాయ పంచాక్షరితో విద్యార్థులకు పలకమీద అక్షరాభ్యాసం చేయించి వారికి విద్యా విజ్ఞానం ఆయు రారోగ్యాలు పొందాలని దీవించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. వేద పండితులకు చైర్మన్ పట్టు వస్త్రాలు అందజేసి వారి ఆశీస్సులను స్వీకరించారు.
బాలాజీ కాంప్లెక్స్ నందుగల శ్రీసంకల్ప్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లో గల ఎల్ కెఆర్ నోబెల్ స్కూల్ నందు వసంత పంచమి వేడుకలు చైర్ పర్సన్ జి లక్ష్మీకాంత్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ మురళీనాథరెడ్డి, డా.కవిత, కళ్యాణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

అక్క చెల్లెమ్మల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - కొత్తపల్లె : గ్రామాల్లో ఉన్న అక్క చెల్లెమ్మల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం అని నందికొట్కూర్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కొత్తపల్లి లో ఉన్న ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఏరియా కో ఆర్డినేటర్ పుల్లయ్య ఆధ్వర్యంలో వైయస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాదయాత్రలో అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన వైయస్సార్ ఆసరా నాలుగు విడతలుగా వేయడం జరిగింది. వైయస్సార్ ఆశలతో గ్రామాల్లో ఉన్న అక్కచెల్లెమ్మలు ఆర్థిక అభివృద్ధితోపాటు కుటుంబాన్ని అభివృద్ధి పథంలో నడుపుకోవడం జరుగుతుంది అన్నారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అవినీతి పార్టీ అయినా టిడిపి గ్రామాలకు వస్తే మీరు అధికారంలో ఉన్నప్పుడు ఏహామీ నెరవేర్చారు అని టిడిపి నాయకులను ప్రశ్నించాలని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి పథకం అక్క చెల్లెమ్మల ఖాతాలోకి వేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం చెక్కులపంపిణీ కార్యక్రమం నిర్వహించి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జవహర్ బాబు జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి వైసిపి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ సింగారం రంగా జగనన్న సచివాలయాల మండల కన్వీనర్ నాగలక్ష్మి రెడ్డి సర్పంచ్ బాల ఎల్లయ్య ఎంపీటీసీ స్రవంతి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య మాజీ నాగంపల్లి సొసైటీ చైర్మన్ రామ సుబ్బారెడ్డి మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి వైసిపి నాయకులు చింతమాను శ్రీనివాసులు యాదవ్ నారాయణరెడ్డి రహంతుల్లా రమేష్ జయరాజ్ అధికారులు పలు గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి సమస్యకు చర్యలు

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలో రాబోయే వేసవిలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మారుఫ్ ఆసియా, కమిషనర్ హరిప్రసాద్ మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో చేతి పంపులు నీటి కుళాయిలు ప్రతికాలనీలో ప్రతి వార్డులలో మరమ్మతులను చేయిస్తూ నీటి సమస్యలేకుండాచూస్తున్నామని అన్నారు. అలాగే నీటిసమస్య ఉన్నచోట ట్యాంకర్లను పెట్టి నీటిని అందిస్తున్నామని వారికి ఎలాంటి సమస్య లేకుండా తీరుస్తామన్నారు. పట్టణంలోని ప్రజలకు నీటి సమస్య తీర్చేందుకు పలు చర్యలు తీసుకుంటామన్నారు. పలు వార్డులలో పలు కాలనీలలో నీటి సమస్య ఉంది అని మా దృష్టికి తీసుకువస్తే తక్షణమే ఆసమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కావున పట్టణ ప్రజలు వేసవిలో నీటి కోసం ఎలాంటి ఇబ్బందులు పడకూడదని ముందస్తుగానే నీటి సమస్యలపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలో కౌన్సిలర్లతో చర్చించి ఎక్కడైనా నీటి సమస్య ఉందని తెలిస్తే తక్షణమే అక్కడకు చేరుకొని పరిశీలించి ఆ యొక్క నీటి సమస్యను పరిష్కరిస్తున్నామని తెలిపారు.దాదాపుగాపట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉన్న చేతి పంపు బోర్లు, నీటి కుళాయిలు అన్నీ కూడా సక్రమంగానే పనిచేస్తున్నాయన్నారు. అవ సరం లేని చోట ఉన్న బోర్లను పరిశీలిస్తున్నామని అవసరమున్న చోట బోర్లు వేసేందుకు కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆత్మకూరు పట్టణ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి యొక్క సమస్యలను తెలుసుకుంటూ వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆసియా మరూఫ్, మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్, కో ఆప్షన్.సభ్యులు ఎం. ఏ. రషీద్, వైస్,చైర్మన్ మూల రాజగోపాల్, కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : మండల కేంద్రమైనకోయిలకుంట్ల లో ఒక కోటి 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ లో నియోజకవర్గం శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి ప్రారంభించారు.కాంట్రాక్టర్ సుధాకర్ రెడ్డి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు.అనంతరం ముస్లింలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బొతుల పాపిరెడ్డి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ హయాంలో ఆనాటి శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి బనగానపల్లె నియోజకవర్గం లో ఏ ఒక్క ముస్లిం వర్గానికి శాశ్వత పనులను చేసిన దాఖలాలు లేవని వాటిని ప్రజలు గుర్తించాలని ఈ సందర్భంగా తెలిపారు. అదే 2009వ సంవత్సరంలో బనగానపల్లె పట్టణం ఈద్గా అన్యాక్రాంతం కాకుండా 25 లక్షల రూపాయలతో ప్రహరీ కూడా నిర్మాణం చేపట్టడం జరిగిందని మళ్లీ రెండోసారి శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత 69 లక్షల రూపాయలతో ముస్లింల స్మశాన వాటికకు ప్రహరీ కూడా నిర్మించడం జరిగిందని, 35 లక్షల రూపాయలతో కాటసాని నాగార్జున రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా షియా మతస్తులకు ఇబాదత్ ఖాన నిర్మించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో ముస్లింల కొరకు ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతుంటే తెలుగుదేశం పార్టీ నాయకుడు బిసి జనార్ధన్ రెడ్డి చూసి ఓర్వలేక అడుగడుగునా అడ్డుపడడం జరుగుతుందని తెలిపారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి సహాయ సహకారాలతో నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో బనగానపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడం జరుగుతుందని చెప్పారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలంటే 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ బనగానపల్లె నియోజకవర్గం శాసనసభ్యుడిగా తనను బనగానపల్లె ప్రజలు మరో మరో ఆశీర్వదించాలని కోరారు.కార్యక్రమంలో అవుకు మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, వైఎస్సార్ పార్టీ నాయకులు కర్రా హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, కోవెలకుంట్ల మండలం వైయస్సార్ పార్టీ కన్వీనర్ బివి నాగార్జున రెడ్డి, ఉపసర్పంచ్ జేసిఆర్ సూర్యనారాయణ రెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు గోపిరెడ్డి వెంకటలక్షమ్మ, మండలం పరిషత్ ఉపాధ్యక్షురాలు షాజహాన్, సర్పంచ్ మెట్ల సరళ, కోవెలకుంట్ల మండల గ్రామ సచివాలయం కన్వీనర్ లాయర్ మధు సుధన్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సయ్యద్ ఉన్నిసా, ఈ. ఓ. ఆర్ డి రాధికా రెడ్డి, జిల్లా వైఎస్ఆర్ పార్టీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి అక్బర్ బాషా,చాంద్ బాషా,యాసిన్ మౌలానా, హుస్సేన్,ముస్లిం సోదరులు,వైయస్సార్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై కడప ఆర్జేడికి వినతి

విశాలాంధ్ర - నంద్యాల: ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి యం. అజాం బేగ్ ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు వై. రాఘవరెడ్డిని కడప జిల్లా డిఇఓ యం.అనురాధలను కలిసి పూలబొకేతో శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వివిధ కారణాలతో ఉపాధ్యాయులకు నిలుపుదల చేసిన వార్షిక ఇంక్రిమెంట్లు పునరుద్ధరించాలని, ప్రమోషన్లకు అర్హత ఉండి విచారణ పూర్తి కాని కారణంగా ప్రమోషన్ కోల్పోతున్న వారి పేర్లను ప్రమోషన్ జాబితాలో చేర్చాలని,ఓర్వకల్ మండలం ఉప్పలపాడు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్గ్రేడ్ చేయాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. వెంటనే స్పందించిన ఆర్జెడి ఉప్పలపాడు పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు అందజేశారు. అదేవిధంగా మిగిన అన్ని సమస్యలను పరిష్కరించవలసిందిగా కర్నూలు, నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎస్టీయూ సీనియర్ నాయకులు రామ చంద్రారెడ్డి, రాఘవయ్య,సుధాకర గుప్తా, శ్రీనివాసులు, ఉప్పలపాడు గ్రామ సర్పంచ్, విద్యాకమిటి చైర్మెన్ తదితరులు పాల్గొన్నారు.

యువత రోడ్డు నియమాలను పాటించండి- ఎవీఐ క్రాంతి కుమార్

విశాలాంధ్ర-బేతంచెర్ల : యువత రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని ఎంవిఐ క్రాంతి కుమార్ అన్నారు.బుధవారం స్థానిక శేషారెడ్డి ఉన్నత పాఠశాల లో రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత రోడ్డు నియమాలు పాటిస్తూ, జాగ్రత్తలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనం నడిపితే ప్రమాదాలు జరగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, రాస్ డ్రైవింగ్ ,త్రిబుల్ డ్రైవింగ్ వంటి వాటిని సాధ్యమైనంత వరకు తగ్గించాలని,వీటితో పాటు వాహనాలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ ఉంచుకోవడంతో మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబాలకు న్యాయం చేసే వారౌతారని ఆయన అన్నారు.18 సంవత్సరాల కన్నా తక్కువ ఉన్న వయస్సు పిల్లలకు వాహనాలను ఇవ్వడం పెద్ద తప్పిదమని,వీటిపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉన్నారని, మైనర్లకు వాహనాలు ఇవ్వడంతో తల్లిదండ్రులపై కేసులు పెట్టె అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ శంకర్ నాయక్, హెచ్డిఎఫ్సి ఇన్సూరెన్స్ మేనేజర్ సుబ్బారెడ్డి, సీపీఎం నాయకుడు ఎల్లయ్య, ట్రాక్టర్ ఓనర్స్ ఉపేంద్ర,జవ్వాజి వెంకటేశ్వర్లు,బుగ్గన గోపాల్ రెడ్డి, అధిక సంఖ్యలో వాహనాల యజమానులు, ట్రాక్టర్,జీపు, ఆటో డ్రైవర్లు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

విశాలాంధ్ర-బనగానపల్లె : మండలంలోని పలు పాఠశాలలో వసంత పంచమి పురస్కరించుకొని అత్యంత వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని వెంకటాపురంలోని ప్రాథమికోన్నత పాఠశాల నందు వసంత పంచమి శుభ సందర్భంగా నూతనంగా నిర్మించిన సరస్వతి దేవి ఆలయాన్ని ప్రారంభించి పూజలు చేశారు. విగ్రహ దాత నాగిరెడ్డి మాట్లాడుతూ విద్య వల్లనే జీవితాలు అభివృద్ధి చెందుతాయని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. హెచ్ఎం మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యం, తోడ్పాటు ఉన్నట్లయితే విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలను సాధించడంలో సులభతరం అవుతుందని పేర్కొన్నారు. పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో సర్పంచు హరిత, శ్రీనివాస్‌రెడ్డి, సుభద్రమ్మ, రాజశేఖర్ , తిరుమలయ్య,విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

విశాలాంధ్ర-చాగలమర్రి : మండల కేంద్రమైన చాగలమర్రిలోని భారతి విద్యా మందిరంలో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేదపండితులు ఆధ్వర్యంలో సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు,హెూమాలు చేసారు.అనంతరం ఎంఈఓ అనురాధ సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని చేపట్టారు తల్లిదండ్రులు తమ చిన్నారులను పాఠశాలకు తీసుకవచ్చి పలకల్లో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఎంపిపి వీరభద్రుడు,ఎంఈఓ లు పాఠశాల ఆవరణలో ప్రహరి గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు.తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య,విశ్రాంత హెచ్ఎం మధుసూదన్‌శర్మ,పెన్ననర్ల సంఘం అధ్యక్షుడు పోలిశెట్టి,ఉమాదేవి,హెచ్ఎం ప్రసన్నలు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల డిపాజిట్ సొమ్మును తనఖా పెటన ఘనత జగన్ ప్రభుత్వం

విశాలాంధ్ర - నంద్యాల: వైస్ఆర్ అభయ హస్తం నుండి డ్వాక్రా సంఘాల మహిళలు డిపాజిట్ చేసిన సొమ్మును అక్రమంగా తనఖా పెట్టి సంక్షేమ పథకాలకు మళ్లించి సగటున 20 వేల రూపాయలను ప్రతి డ్వాక్రా మహిళ నుండి ఈ ప్రభుత్వం దోచుకుంటుందని నంద్యాల మండల టిడిపి నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా నంద్యాల టీడీపీ మండల అధ్యక్షులు మునగాల విశ్వనాథ్ రెడ్డి, నాయకులు అయ్యలూరు మాజీ సర్పంచ్ త్రీలింగేశ్వర్ రెడ్డి, చంద్రారెడ్డి, గుర్రప్ప, అయ్యుబ్ తదితరులు మాట్లాడుతూ వైస్ఆర్ అభయ హస్తం నుండి డ్వాక్రా సంఘాల మహిళలు డిపాజిట్ చేసిన సొమ్మును అక్రమంగా తనఖా పెట్టి సంక్షేమ పథకాలకు మళ్లించి ఈ ప్రభుత్వం దోచేసిందన్నారు. అదే విధంగా వైఎస్ఆర్ శాశ్వత భూ హక్కు చట్టం పేరుతో గతంలో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను ప్రజల నుండి పది వేల రూపాయలు కట్టించుకుని తన ఫోటో పెట్టి ఒక కాగితం ఇచ్చాడని ఆరోపించారు. రిజిస్ట్రేషన్ ఆఫీసుకు తీసుకువెళ్తే చెత్తబుట్టలో వేసేస్తున్నారని విమర్శించారు. అదే విధంగా మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రజల నడ్డి విరగొట్టి పన్నులు వసూలు చేస్తూ 30% పథకాలను ఖర్చుచేసి మిగితా ప్రజాధనాన్ని దోచేస్తున్నారన్నారు. ఎస్సి, బీసీ ఎస్టీ మైనారిటీ కమిషన్ నిధులను కాజేసి ప్రజలను మోసం చేసిందన్నారు. సిద్ధం అంటూ జగన్ సభలు పెడుతున్నాడని, వాస్తవానికి అతను ఇంటికి పోయేదానికి పదవి విరమణ సభలు పెడుతున్నాడని ఎద్దేవా చేసారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమని, నంద్యాలలో ఫరూక్ అఖండ మెజారిటీతో గెలవబోతున్నారని వారు జోశ్యం చెప్పారు.

పలె అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- నంద్యాల రూరల్: నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండల పరదిలోని గోస్పాడు, చింతకుంట్ల, జూలేపల్లే నెహ్రూనగర్, పసులపాడు, తేళ్లపురి గ్రామాలలో బుధవారం రూ.6.22కోట్ల వ్యయంతో 9 వ్యవసాయ సహకారం సంఘం... బహుళ ప్రయోజన సౌకర్యాల గోడౌన్ల మరియు గోస్పాడులో రూ.35 లక్షలతో సచివాలయం, 47లక్షలతో స్త్రీశక్తి భవన్‌లు ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, రాష్ట్ర మార్కెఫెడ్ చైర్మన్ నాగిరెడ్డి, వైసీపీ నాయకులు ప్రహల్లాదరెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళరెడ్డి, నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డిఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సోదరులు ఈ బహుళ ప్రయోజన గోడౌన్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గోస్పాడు మండల పరిధిలో రూ.6.22 కోట్ల వ్యయంతో నేడు వ్యవయాస సహకారం సంఘం బహుల ప్రయోజనాల సౌకర్యాల గోడౌన్లను తొమ్మిది ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ గోడౌన్లను ప్రారంభించడం ద్వారా రైతులు పండించిన పంట దిగుబడులను నిల్వ చేసుకోవడానికి ఆయా గ్రామాలలో సమీప గ్రామాలలో గోడౌన్ల సౌకర్యం ఉండటం ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ప్రైవేట్ గోడౌన్లను ఆశ్రయించవలసిన అవసరంలేకుండా సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోడౌన్లలో పంట దిగుబడులను నిల్వచేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామలకు చెందిన సర్పంచ్లు ఎంపీటీసీలు వైసీపీ నాయకులు ఎంపీటీసీ భక్తవత్సలరెడ్డి, గడ్డం ప్రసాద్, పుల్లయ్య, సుబ్రమణ్యం, కాంతారెడ్డి, పార్థసారధిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, భాస్కర్ రెడ్డి శివరామిరెడ్డి, కృష్ణారెడ్డి, కొండారెడ్డి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల లోపే రోడ్డు పనులు పూర్తి చేస్తాం

విశాలాంధ్ర - హెూలగుంద : హెూలగుంద నుండి మార్లమడికి వరకు అధ్వాన్నంగా ఉన్న రోడ్డు మరమ్మతు కోసం పంచాయతీరాజ్ ప్లాన్ నిధులు ద్వారారూ.5.34 కోట్లు ఖర్చు పెట్టి కొత్త రోడ్డు నిర్మిస్తామని నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ భూసేని విరుపాక్షి అన్నారు. మార్లమడికి రోడ్డు భూమి పూజ కోసం వైసీపీ నాయకులు, కార్యకర్తలు మోటార్ సైకిల్ ద్వారా పురవీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఎల్ఎల్సీ కాలువ గట్టు కింద బుధవారం రోడ్డు నిర్మాణ పనులకు విరుపాక్షి వేదమంత్రోచ్చారణల మధ్య భూమి పూజ చేసి గడ్డపారతో భూమిని తవ్వి జెసిబి యంత్రం ద్వారా పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పల్లెవాసుల కోసం రోడ్డు మరమ్మతు చేయడానికి నిధులు విడుదల చేశారని ఎన్నికల్లో లోపు రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు .అధికారులు నాణ్యతగా రోడ్డు పనులు చేయాలని ఆదేశించారు. ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న రోడ్డు నిర్మాణ పనులను వేగంవంతం చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా కొనసాగించడానికి ప్రజలు అత్యధిక మెజార్టీతో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో..

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల సీపీఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ తొలిదళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగిందని దళిత హక్కుల పోరాట సమితి నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇ. చెన్నయ్య, కె. ప్రభాకర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నంద్యాల జిల్లా గౌరవాధ్యక్షులు కె. ప్రసాద్, నాయకులు భాస్కర్, నాగ రాముడు, సుబ్బరాయుడు సోమన్న,సుభాష్ సాంబశివుడు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి సంయుక్త మద్రాస్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో అనేకమార్లు మంత్రి పదవులను నిర్వహించారని, రెండుసార్లు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కొనసాగడం జరిగిందని, అటువంటి మహనీయుని జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు.

ఆళ్లగడ్డలో వైసీపీకి ఎదురుదెబ్బ

టీడీపీలో చేరనున్న సీపీ తిమ్మారెడ్డి కుటుంబం

విశాలాంధ్ర -ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వైసీపీకి గట్టి ఎదురు దెబ్బ తగలనుంది.. నేడు అనగా గురువారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సిపి తిమ్మారెడ్డి కుటుంబం టిడిపి తీర్థం పుచ్చుకోనున్నారు. ఆళ్లగడ్డ తాలూకాలో సిపి తిమ్మారెడ్డి కుటుంబానికి మంచి పేరు ఉంది. బలమైన వర్గం ఆ కుటుంబానికి ఉంది. సిపి తిమ్మారెడ్డి తదనంతరం వారి కుటుంబం గంగుల కుటుంబంతో ప్రయాణం చేసింది. దాదాపు 20 సంవత్సరాల పాటు ఆ కుటుంబం గంగుల కుటుంబంతో ప్రయాణం చేసి వారి గెలుపులో కీలక పాత్ర వహించారు. సీపీ తిమ్మారెడ్డి తదనంతరం ఆయన రాజకీయ వారసునిగా ఆయన మనువడు కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట శ్రీనివాస్ రెడ్డి ఆళ్లగడ్డ నియోజకవర్గం రాజకీయాల్లో కీలకపాత్ర వహించారు. గంగుల ప్రతాపరెడ్డి, ఆయన సోదరుడు గంగుల ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డికి రాజకీయాల్లో చేదోడువాదోడుగా ఉంటూ వారి గెలుపుకు కీలక పాత్ర వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వాసుతోపాటు ఆయన కుటుంబ సభ్యులు టీడీపీలో చేరనుండడం వైసీపీకి గట్టి షాక్ లాంటిదే. వాసు చేరికతో ఆళ్లగడ్డ నియోజకవర్గం రాజకీయాల్లో పలుమార్పులు చోటు చేసుకోవచ్చని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.